## الدرس الخامس ఐదవ పాఠం

### المسح على الخفين మేజోళ్ళపై మస్‘హ్

ఇస్లాం ధర్మం యొక్క సులువైన ఉత్తమ విషయం ఒకటి: మేజోళ్ళపై 'మసహ్' చేసే అనుమతివ్వడం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడా 'మసహ్' చేసేవారని రుజువైనది. అమ్ర్ బిన్ ఉమయ్య రజియల్లాహు అన్హు చెప్పారు:

عَنْ عَمْرِو بْنِ أُمَيَّةَ ﷺ قَالَ: رَأَيْتُ النَّبِيَّ ﷺ يَمْسَحُ عَلَى عِمَامَتِهِ وَخُفَّيْهِ.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ తలపాగ మరియు మేజోళ్ళపై 'మసహ్' చేస్తున్నది నేను చూశాను. (బుఖారి 205).

వాటి పై 'మసహ్' చేయుటకు ***ఒక నిబంధన*** ఏమిటంటే అవి వుజూ చేసిన తర్వాత తొడిగి యుండాలి.

తడి చేసిన చెయ్యితో పాదాల పై భాగాన 'మసహ్' చేయాలి, క్రింది భాగాన కాదు.

ఇక ***'మసహ్' గడువు*** విషయానికి వస్తే; స్థానికులు ఒక పగలు ఒక రాత్రి.

ఏ ప్రయాణంలో నమాజ్ ఖస్ర్ చేయవచ్చునో ఆ ప్రయాణంలో ఉన్నవారు మూడు రేయింబవళ్ళు మేజోళ్ళపై 'మసహ్' చేయవచ్చును. (వుజూ చేసి తొడిగన తరువాత వుజూ భంగమయిన క్షణం నుంచీ గడువు మొదలవుతుంది).

***'మసహ్' భంగమయే కారణాలు:***

గడువు ముగిసిన మరుక్షణం నుంచే 'మసహ్' భంగమైపోతుంది.

'మసహ్' చేసిన తరువాత కనీసం ఒకసారైనా తీసినట్లయితే 'మసహ్' భంగమవుతుంది.

లేదా మనిషి (స్వప్నస్థలనం లేదా భార్యభర్తల సంభోగం కారణంగా) అశుద్ధతకు లోనైతే 'మసహ్' భంగమవుతుంది.

స్నానం చేయుటకై అవి తీయడం తప్పనిసరి.

### نواقض الوضوء వుజూను భంగపరిచే విషయాలు

1- మలమూత్రపు మార్గాల నుండి ఏదీ వెలువడినా సరే అందు వలన వుజూ భంగమవుతుంది: మలము, మూత్రము, అపానవాయువు (పిత్తు), 'మజీ', 'వదీ' రక్తము మరియు 'మనీ'. 'మనీ' వలన స్నానం చేయడం కూడా విధి అవుతుంది.

2- నిద్ర. 3- ఒంటె మాంసం తినడం. 4- స్పృహ తప్పటం మరియు బుద్ధి క్షీణించడం.